# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం
25 అక్టోబర్
2025



# వస్త్ర వ్యాపారం కుదేలు



**ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారులు**
**పండుగ సమయాల్లో పడిపోయిన విక్రయాలు**
**అద్దెలూ చెల్లించలేమంటున్న వైనం**

**కోదాడ, అక్టోబర్ 24 (నినాదం):** కోదాడ పట్టణంలో వస్త్రవ్యాపారం కోలుకోలేకపోతోంది. పండుగల సమయంలో కిటకిట లాడాల్సిన దుకాణాలు వెలవెలబోతున్నాయి. పెళ్లిళ్లకు హంగూ ఆర్భాటాలు లేక మార్కెట్ మందకొడిగా సాగుతోంది. ఓ వైపు స్టాకు పేరుకుపో వడం.. కనీస స్థాయిలో అమ్మకాలు లేకపోవడంతో చాలా మంది వ్యాపారులు నష్టపోయారు. కొందరు వ్యాపారాలు వదులుకున్నారు. చిరు వ్యాపారుల పరిస్థితి దారుణంగా తయారైంది. కనీస ఆదాయం రాక విలవిల్లాడుతున్నారు. దుకాణం అద్దెలు చెల్లించలేక చతికిలపడుతున్నారు.

**పండుగ సమయంలో గిరాకీలు ఏవి..!**

వినాయక చవితి పర్వదినం, దేవీ నవరాత్రులు వెళ్లిపోగానే ఎప్పుడెప్పుడు వస్తాయా ఈ పండగలు అంటూ మూడు నెలల ముందు నుండే దసరా, దీపావళి, సంక్రాంతి పండగల కోసం 2020 సంవత్సరానికి ముందు వరకు అన్ని వర్గాల ప్రజలు ఎదురుచూసేది. మూడు నెలల ముందునే, కుటుంబ పెద్ద కుటుంబంలోని కూతు ళ్లకు, కుమారులకు, వారి తల్లిదండ్రులకు కావలసిన మేరకు క్లాత్ కొనుగోలు చేసి, టైలర్ షాపుల కుట్టేందుకు కొలతలు ఇచ్చేది, కొందరైతే ముందుగానే కుట్టు కూలి అడ్వాన్స్ చెల్లించేవారు. వారికి, నాకు వారం, 15 రోజులలో కుట్టిన వస్త్రాలు ఇవ్వాలని చెబుతూ కొలతలు ఇచ్చేవారు. ఆ హడావిడి వేరు ఉండేది నేడు అనాటి పరిస్థితి కనబడడం లేదు. వ్యాపారాలు లేక వస్త్ర దుకాణాలు వేల వేల పోతున్నాయి. వివాహాది ఇతర శుభకార్యాలకు కోదాడ పట్టణ పరిసర గ్రామాల ప్రజలు కోదాడ కు వచ్చి వస్త్రాలు కొనుగోలు చేస్తారు. నేడు పండగల సందర్భంగా ఆ పరిస్థితి లేదని వస్త్ర వ్యాపారులు తెలియజేశారు. ప్రస్తుతం ఈ ఏడాది కోదాడ పట్టణంలో దసరా, దీపావళి పండగలకు వస్త్ర దుకాణాలకి గిరాకీలు లేక మార్కెట్ అంతా వెలవెలబోతున్నాయి.

**ఆన్లైన్ మార్కెట్.. ఫ్రీ బస్ ఎఫెక్ట్...!**

వస్త్ర వ్యాపారంలోకి ఆన్లైన్ మార్కెట్ రావడం, ఫ్రీ బస్ ఎఫెక్ తో అత్యధిక శాతం మహిళలు పండగలకు వివాహాది శుభకార్యాలకు సైతం ఖమ్మం, సూర్యాపేట, హైదరాబాద్, ప్రాంతాలకు వెళ్లి వస్త్రాలు కొనుగోలు చేయడం మరో కారణంగా కనబడుతుందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. యువత రెడ్ మేడు వస్త్రాలకి ఎక్కువ మక్కువ చూపుతున్నారు. రెడీమేడ్ వస్త్ర వ్యాపారం రాకతో, వస్త్రాలు కుట్టే దర్జీకి సైతం పని లేకుండాపోయిందని టైలర్ షాప్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితులలో టైలర్ షాపులు నడుపుతున్నామని చెబుతున్నారు. మీడియంలో నాణ్యమైన క్లాత్ కొనుగోలు చేస్తే 1000 రూపాయలలో క్లాత్ వస్తుంది. టైలర్ షాప్లలో నేడు 800 రూపాయలు చొక్కా పా యింట్ కుడితే ఫీజు తీసుకుంటున్నారు. అలాగే ఉచిత బస్సు ఎఫెక్ట్ ప్రతి వ్యాపార రంగంలో కనబడుతుంది. మహిళలకు ఫ్రీబస్ రాకతో ఇతర చోట్ల ,ఆన్లైన్ షాపింగ్ తో పాటు పట్టణాలకు వెళ్లి బర్త్డేలకు వివాహేవితర శుభకార్యాలయకు వస్త్రలు కొలుగోలు చేస్తున్నారని వస్త్ర దుకాణాల యాజమానులు వాపోతున్నారు.

**వస్త్ర వ్యాపారం కుంటుపడింది**
**వస్త్ర వ్యాపారులు ఎలుగురి భాస్కర్, నాగేంద్రబాబు, కోదాడ పట్టణం..**

దసరా, దీపావళి పండుగలు సందర్భంగా భారీగా నగదు చెల్లించి వస్త్రలు అమ్మేందుకు తీసుకువచ్చాము. కేవలం 30 శాతం నుండి 40శాతం వరకు వ్యాపారం జరిగింది. గతంతో పోల్చుకుంటే వ్యాపారం కుంటుపడింది. ఆన్లైన్ రాక, ఫ్రీ బస్ ఎఫెక్ట్ వస్త్ర వ్యాపారంపై అధికంగా పడింది.


# అత్యంత వైభవంగా శిరీష సంతోష్ నిశ్చితార్థం

**మహేశ్వరం, అక్టోబర్ 24 (నినాదం) :** హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మై సిగండి గ్రామపంచాయతీకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు శిరీష సంతోష్తో మైసిగండి ఫంక్షన్ హాల్లో పరిధిలోని నిశ్చితార్థం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. నిశ్చితార్థం వేడు కలకు ముఖ్య అతిథులుగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజే షన్ సెక్రెటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్, రామావత్ అమ్మ నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన నాయకులు లావుడియా గోపాల్ నాయక్, రవి నాయక్ గ్రామ పెద్దలు నాయకులు స్థానిక నాయకులతో ఈ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని వారి బంధువుల, మిత్రుల, కుటుంబం సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అభిమానులు బంధువు మిత్రులు, కుటుంబ సభ్యులు పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు



# గురుకుల పాఠశాల విద్యార్థి ఆత్మహత్య





**భీమదేవరపల్లి అక్టోబర్ 24 (నినాదం) :** హుస్నాబాద్ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి ప్రమాదవశత్తు మరణించిన ఘటన మరువకముందే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగరలోని పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నెలకొంది. దీపావళి పండుగకు ఇంటికి వెళ్లి గురువారం గురుకుల పాఠశాలకు తిరిగి వచ్చిన పదవ తరగతి విద్యార్థిని శ్రీ వర్షిత శుక్రవారం ఉదయం చున్నితో ఉరి వేసుకుని చనిపోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సర కాలంగా పాఠశాలలో ప్రిన్సిపల్, సిబ్బంది ఇబ్బందులు పెడుతున్నారని తన కూతురు శ్రీ వర్షిత తనతో చెప్పిందని ప్రిన్సిపల్ మరియు సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని గురుకుల విద్యార్థిని శ్రీ వర్షిత తండ్రి వనం తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# 18వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**కోదాడ, అక్టోబర్ 24(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహి స్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 18వ రోజు గురువారం 520పైగా అయ్యప్ప మాలదారులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలుగా అనంతగిరి మండల కేంద్రానికి చెందిన సంగబోయిన అంతయ్య, శ్రీదేవి దంపతులు కూతురు స్వాతి పుట్టినరోజు సందర్భంగావ్య వహరించారు. ఈ కార్యక్రమం లో కొండపల్లి వాసు గురుస్వామి,పి. వీరయ్య, యరసాని కుమార్, యరసాని రవి,పాలిక నరసింహారావు, పి నరసింహారావు, గాదం శ్రీను తోకల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# జాగృతిలో చేరిన ఉద్యమకారులు

**కరీంనగర్, అక్టోబర్ 24(నినాదం) :** జాగృతిని కరీంనగర్ జిల్లాలో బలోపేతం చేయడంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కేంద్ర జాగృతి కార్యాలయంలో పలువురు నేతలకు జాగృతి చేరినారు వారికి జాగృతి అధ్యక్షురాలు కవిత కండువాలు కప్పి జాగృతిలో చేర్చుకున్నారు జాగృతి చేరిన వారిలో తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం సీనియర్ నాయకుడు పెండ్యాల మహేష్, తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ బుడిద పర్శారం గౌడ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చంటి శ్రీనివాస్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు దెబ్బటి సూర్య, పెరుమండ్ల అభిషేక్, కరీంనగర్ బ్యూటీ అసోసియేషన్ సభ్యులు కొండ్ర శోభరాణి, మౌనిక, తదితరులు జాగృతిలో చేరినారు. ఈ సందర్భంగా కవితక్క మాట్లాడుతూ, జాగృతి ని బలోపేతం చెయ్యాలని, తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన నాయకులు ఉన్నారని తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటికీ ఉద్యమ కారులను అనుకున్నంత మేరకు న్యాయం చేయలేక పోయాయని అన్నారు రానున్న రోజులలో సామాజిక తెలంగాణ ఉద్యమ కారులను, కాపాడుకుంటం అని అన్నారు. ఈనెల 25 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జాగృతి జనం బాట కార్యక్రమం మొదలవుతుంది అందులో భాగంగా ఈనెల 31 తేదీ నుండి వచ్చే 1 తేదీ వరకు కరీంనగర్ జిల్లాలో జనం బాట మొదలవుతుంది ఈ కార్యక్రమాన్ని జాగృతి నాయకులను ప్రజలు, మేధావులును, ఉద్యోగ నిరుద్యోగులను, వ్యాపార వర్గాలను, డాలర్లను ఇంజనీర్లను, అడ్వకేట్స్ లను పెద్దఎత్తున భాగస్వామ్యం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి ఆరోగ్య విభాగం అధ్యక్షుడు మేకల తిరుపతి, రూప, విజయ, కొత్తూరి రఘు, శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్, లతో పాటు పలువురు మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# కార్మిక పోరాటాల సారధి సీఐటీయూ

**ఎనమిది గంటల పని విధానాన్ని మార్చేందుకు కేంద్రం ప్రభుత్వం కుట్రలు చేస్తుంది**
**సిపిఎం నాయకులు కోమటి రవి**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్24 (నినాదం):** సిఐటియు మల్కాజిగిరి మండల స్థాయి సమావేశం గుంటి లక్ష్మణ్ అధ్యక్షతన నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ లో జరిగింది. ముఖ్య అతిథిగా కోమటి రవి పాల్గొన్నారు. సీనియర్ నాయకులు కృపసాగర్ మాట్లాడుతూ ,గతం సిఐటియు అనేక రంగాల్లోకి విస్తరించి హక్కుల కోసం పనిచేస్తున్నది అన్నారు. మున్సిపల్ ,ఆశా, అంగన్వాడీ, మధ్యన్న భోజన, స్నేహ ఇంటి పనివారాల, భవన్ నిర్మాణ, స్టోన్ లయింగ్, ఆటో ట్రాలీ, పెయింటర్, సెంట్రింగ్, ఇలా అన్ని రంగాల కార్మికుల కోసం,వీరి కూలీ రేట్ల జీతాల పెంపు కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తూ వస్తున్నది అని కొనియాడారు. ప్రమాదాలకు గురి అయిన కార్మికులకు భారీగా నష్ట పరిహారం ఇప్పించడం జరిగింది. అసంగటి త కార్మికులకు, చట్టాలు వర్తింప చేయాలని,కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లన్నారు. రవి నాయకత్వంలో మల్కాజిగిరి లోని యునైటెడ్ స్పిరిట్స్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులకు మంచి వేతన ఒప్పందం చేయడం జరిగింది. భవిష్యత్తులో కార్మికుల పక్షాన మీ అందరి సహకారంతో మరింత బలంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. రవి మాటాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని 8 గంటలు ఉన్న పని పద్ధతిని 10,12 గంటలకు పెంచి కార్మికులను బానిసలుగా తయారు చేస్తున్నారు అని విమర్శించారు. 42 కార్మిక చట్టాలను 3 లేబర్ కోడ్ లుగా కుదించారు. ట్రేడ్ యూనియన్ చట్టాలను రద్దు చేస్తున్నారు. సంఘం పెట్టుకునే అధికారం కూడా రద్దు చేయాలని చూడటం అత్యంత దుర్మార్గ మయింది అని దుయ్యబట్టారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చూడకుండా మతోన్మాద ఎజెండా అమలుకు పరుగులు తీస్తున్న ది మోడీ ప్రభుత్వం. కుల మత వివక్షలు తీసుకొచ్చి, విభేదాలను సృష్టించి కార్మిక ఐక్యతను దెబ్బతీస్తున్నారు. దీనిని మనందరం ముక్త కంఠంతో వ్యతిరేకించాలని పిలుపు ఇచ్చారు. గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో చేసిన వ్యాఖ్యలు వాగ్దానాలు అధికారం లోకి వచ్చిన తర్వాత పూర్తిగా మర్చిపోయారు. పేదకు ఇండ్లు,మహిళలకు 2500, రేషన్ కార్డులు,అందరికీ పని గ్యారంటీ ఇవి ఏవీ కూడా అమలుకు నోచుకోలేదు. సిగ్గుచేటు. అని ఘాటుగా విమర్శించారు. ఐక్య ఉద్యమాలు నిర్మించడమే ఏకాయిక మార్గమని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని 22మందితో కృపసాగర్ గారు ప్రతిపాడించారు. ఈ కమిటీని ఏకగ్రీవంగా సభ ఆమోదించింది. కమిటీకి కన్వీనర్ గా విజయ కుమార్ , కో కన్వీనర్ గా నాగరాజు సభ ఎన్నుకున్న ది. ఈ కమిటీ అన్ని రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది అని ప్రకటించారు . 13మంది నీ జిల్లా మహాసభకు ప్రతినిధులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు విజయ కుమార్, గుంటి లక్ష్మణ్, నాగరాజు కొండల్, ఎంకన్న,భాష, శ్రీనివాస్, ప్రభాకర్, జగదీష్, అశోక్, రాజ్యలక్ష్మి, సరోజా, యాదగిరి, మద్దిలేటి,చిన్న కేశవులు, సుమిత్ర , రేఖ, చిట్టెమ్మ,ధర్మేందరెడ్డి, కృష్ణ,బాల రాజు,రషీద్ కమిటీగా ఎన్నికైనారు.

# పాలేరు నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ



**పాలేరు అక్టోబర్.23( నినాదం):** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ తిరుమలాయపాలెం మండలం,బీరోలు గ్రామం బండారు వెంకటనారాయణ రెడ్డి,రాజ్యలక్ష్మి కుమార్తె దీపిక-రాజశేఖర్ రెడ్డి ను మరియు,విజయరామ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామం మాజీ సర్పంచ్ చావిడి రామారావు-నాగమణి కుమార్తె కీర్తి-నిఖిల్,లను అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ నాయకులు కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంటను నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**భీమదేవరపల్లి అక్టోబర్ 24 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో మంగళపల్లి గ్రామంలో రైతు శనిగ పంట పూర్తిగా నాశనం అయిన సంఘటన కలకలం రేపుతోంది. తిప్పారపు వెంకటయ్య అనే రైతు దండవేని కోమల, బొల్లి రాజయ్యలకు చెందిన రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని శనిగ పంట సాగు చేస్తున్నారు. పంట కాయల దశకు చేరిన సమయంలో గురువారం అర్ధరాత్రి వంగర గ్రామానికి చెందిన కొంకట వెంకటస్వామి, అతని సోదరుడు వీరస్వామి ఇద్దరూ ట్రాక్టర్లతో వచ్చి రోటవేటర్ సాయంతో పంటను పూర్తిగా ధ్వంసం చేశారని రైతు ఆరోపించాడు. మరికొన్ని రోజుల్లో పంట చేతికివచ్చేది. సుమారు లక్ష రూపాయల నష్టం జరిగిందని బాధితుడు వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన వంగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. భూ యజమానులు దండవేని కోమల, బొల్లి రాజయ్యలు కూడా కొంకట వెంకటస్వామి, వీరస్వాములపై అదేవిధమైన ఫిర్యాదు చేసారని తెలుస్తోంది.

# ఎంపీఓకు సన్మానం

**మహాదేవపూర్ అక్టోబర్ 24, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎంపీఓ ప్రసాద్ ను ఎంపీడీవో రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో అధికారులు సన్మానించారు. మహాదేవపూర్ నుండి బదిలీపై వెళ్తున్న ప్రసాద్ ను పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ గత కొద్ది సం వత్సరాలుగా మహాదేవపూర్లో ఎంపీఓ గా విధులు నిర్వహించిన ప్రసాద్ ఎలాంటి వివాదాల కు తావివ్వకుండా విధులు నిర్వహించాడని తెలిపారు. మండల పంచాయతీ కార్యదర్శులు, జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శబరిమలకు పాదయాత్ర చేపట్టిన అయ్యప్ప స్వాములు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** బి.హెచ్.ఈ.ఎల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం ఇరుముడి ధరించి శుక్రవారం పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అయ్యప్ప స్వాములను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో పాదయాత్ర దిగ్విజయంగా ముగించుకుని స్వామి వారి దివ్యదర్శనం పొందాలని ఆకాంక్షించారు. పాదయాత్రలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ పాదయాత్ర చేయాలని కోరుతూ, పాదయాత్రలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తెలియజేయాలని అన్నారు. పాదయాత్రకు బయల్దేరిన గురుస్వాములు నాగరాజు గౌడ్, దేవేందర్ రెడ్డి, నగేష్ గౌడ్, ప్రవీణ్ ,శ్రవణ్ అరుణ్ గౌడ్, తుమ్మల జగన్ రెడ్డి, వందలాది స్వాములు ఉన్నారు.

# విద్యార్థులపై ఒత్తిడి లేకుండా బోధన చేయాలి

**గురుకుల పేరెంట్స్ అసోసియేషన్**

**భీమదేవరపల్లి అక్టోబర్ 24 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, వంగరలోని పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని వనం శ్రీ వర్షిత ఆత్మహత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు కారణమైంది. తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులలా పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింలు ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఇది గురుకుల విద్యా వ్యవస్థలోని లోపాల ప్రతిఫలమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషాద ఘటనను అత్యంత ప్రాముఖ్యతతో తీసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వనం శ్రీ వర్షినీ కుటుంబానికి 50 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబంలో ఒక సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఇకపై రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల మానసిక ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కౌన్సెలింగ్ సదుపాయాలను తప్పనిసరి చేయాలని సూచించారు. అదేవిధంగా, తల్లిదండ్రులతో పాఠశాలల సమన్వయం పెంచడం, విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించే విధంగా విద్యా విధానాన్ని పునరాలోచించాలని కోరారు. ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే, గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపట్టే అవకాశం ఉందని చిట్యాల నర్సింలు హెచ్చరిస్తున్నాము.

## రివైటల్ డెంటల్ హాస్పిటల్‌ని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ ఎమ్ టి శాతవాహన నగర్ కాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన "రివైటల్ డెంటల్ "హాస్పిటల్ ని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావులతో కలిసి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఈ హాస్పిటల్ ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సరసమైన ధరలకు వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ మృతి బాధాకరం

### శాసనసభ్యులు కాలే యాదయ్య దిగ్భ్రాంతి



**చేవెళ్ల అక్టోబర్ 24 (నినాదం):** ఆర్మీ జవాన్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని, మరణ వార్త విని శాసనసభ్యులు కాలె యాదయ్య దిగ్భ్రాంతి గురయ్యారు. శుక్రవారం చేవెళ్ళ నియోజకవర్గం నవాబ్‌పేట్ మండలం వట్టి మినపల్లి గ్రామానికి చెందిన మోముల వెంకట్ రెడ్డి ఆర్మీలో గత 8 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ, శుక్రవారం ఢిల్లీలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మరణవార్త తెలుసుకున్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య జవాను మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, చరవాణి ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి, అన్ని విధాలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.మోముల వెంకట్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని తెలియజేసారు.

# పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సుల ఏర్పాటు



**చింతపల్లి అక్టోబర్ 24 (నినాదం):** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఎంతో పవిత్రమైన కార్తీక మాసం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ లోని పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు నడిపిస్తున్నట్లు ఇన్చార్జి డిపో మేనేజర్ పడాల సైదులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అమరావతి(అమరలింగేశ్వర స్వామి దేవాలయం), భీమవరం(సోమేశ్వర స్వామి దేవాలయం), పాలకొల్లు( క్షీర లింగేశ్వర స్వామి దేవాలయం), ద్రాక్షారామం( భీమేశ్వర స్వామి దేవాలయం), సామర్లకోట( భీమలింగేశ్వర స్వామి దేవాలయం) లను ఒకే రోజు దర్శించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా తిరుగు ప్రయాణంలో విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునే అవకాశం ప్రత్యేకంగా కల్పించడం జరిగిందన్నారు. పెద్దలకు రూ.2200, పిల్లలకు రూ.1400 చార్జీలు వర్తిస్తాయని తెలిపారు. ఈనెల 26, నవంబర్ 2, 9, 16 తేదీల్లో ప్రతి ఆదివారం రాత్రి 8.00గంటలకు దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ నుంచి బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలను దర్శించి పరమ శివుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. తెలంగాణలోని పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు కూడా ప్రత్యేకంగా భక్తుల కోరిక మేరకు బస్సులు నడపనున్నట్లు ఆయన వెల్లడించారు.
బుకింగ్ కోసం 9949026631, 9848847419, 9666599890, 9441340163,నంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# స్వాములకు అన్నదాన వితరణ



**మిర్యాలగూడ అక్టోబర్ 24 (నినాదం) :** దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి శివాలయం ఆలయం లో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరంలోనూ పవిత్ర కార్తీక మాసాన్ని పరిష్కరించుకొని 41 రోజులపాటు స్వాములకు అన్న ప్రసాదవితరణ కార్యక్రమం లో భాగంగా వివిధ మాలధారణ చేసిన స్వాములకు.సామాజికవేత్త, చక్ర టీవీ న్యూస్ ఛానల్ ఎండికొండా లక్ష్మణ్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప, శివ,ఆంజనేయ, దత్త,భవాని మాత సుబ్రహ్మణ్య స్వామి తదితర మాలధారణ చేసిన స్వాములకు దాదాపు 150 మంది పై చిలుకు స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించినారు నిర్వహించినరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పవిత్ర మాసంలో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భక్తి భావం ఉండటం వల్ల క్రమశిక్షణ దయా, గుణాలు అలవాటు పడతాయన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు, అందుకు మాలాధారణ వేసిన స్వాములు ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (నినాదం):** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు మంజూరి పత్రాలు అందుకుని ఇంకా ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించి, నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.
శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండలం చందాపూర్, చిట్యాల గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. గ్రౌండింగ్ ప్రారంభించిన ఇళ్లు బెస్‌మెట్ లెవల్‌కు చేరితే మొదటి విడత చెల్లింపులు జరుగుతుందని అన్నారు. ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు.



పెండింగ్ లేకుండా లబ్ధిదారులకు నగదు పడే విధంగా చూసుకోవాలని, పెండింగ్ సమస్యలు ఏమైనా ఉంటే నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు ఇసుకకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

**గణితంపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**

చందాపూర్ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్



శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల గణితం మార్కుల నివేదికతో పాటు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ గురించి ఆరా తీశారు. గణితంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, గృహ నిర్మాణ శాఖ డి ఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# శ్రామికులందరికీ ఈ కేవైసీ పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (నినాదం):** ఉపాధి హామీ పథకంలో శ్రామికులందరికీ ఈ కేవైసీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డి ఆర్ డి ఓ ఉమాదేవి తో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో శ్రామికులందరికీ ఈ కేవైసీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే సోమవారం నాటికి ఈ కేవైసీ పూర్తి చేసేందుకు గడువు ఉందని, ఆలోగా అన్ని మండలాల వారీగా ఉపాధి హామీ శ్రామికులందరికీ ఈ కేవైసీ పూర్తిచేయాలని సూచించారు. ఈ కేవైసీ నిర్వహించడంలో వెనుకబడిన కొత్తకోట ఎంపీడీవో, ఏపీవోకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గ్రామాల వారీగా మంజూరి పత్రాలు అందుకుని ఇంకా గ్రౌండ్ చేయని లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేయించి గ్రౌండ్ చేసుకునే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రారంభం చేసుకోకపోవడానికి గల కారణాలను తెలుసుకొని ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు.




ఆర్థిక సమస్యలు వల్ల ఇళ్ల నిర్మాణం ప్రారంభించని వారు ఎవరైనా ఉంటే గుర్తించి స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించే సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాలను నిర్మాణం చేపట్టేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ పిడి ఉమాదేవి, గృహనిర్మాణ శాఖ డి ఈ విఠోబా, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# రైతులను పరామర్శించిన జిల్లెల ఆదిత్య రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (నినాదం):** గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం కరెంట్ షాక్ తో పూసల చెరువు దగ్గర ఎనిమిది గేదెలు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి రైతులు మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డి లను పరామర్శించారు. మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డి లకు ఆదిత్య రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. జరిగిన సంఘటన గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 25 గేదలను మేపుకుంటూ వెళుతుండగా గేదెలు చెరువులో ఈతపడుతూ వస్తుండగా 17 గేదెలు ఒడ్డుకు చేరుకోగా 8 గేదెలు మాత్రం కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ విషయాన్ని ఆదిత్య రెడ్డి మండల వెటర్నరీ డాక్టర్లతో, తహసిల్దార్, విద్యుత్ ఉన్నతాధికారులతో జరిగిన నష్టాన్ని ఆదిత్య రెడ్డి వివరించారు. ప్రభుత్వం తరఫున రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, ఎంట్ల రవి, పర్వతాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం




- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్

**చేవెళ్ళ అక్టోబర్ 24(నినాదం):** విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసి, విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ మండిపడ్డారు.శుక్రవారం,చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్, మాట్లాడుతూ..... గత మూడు సంవత్సరల నుండి రాష్ట్ర వ్యాప్తంగా 8, వేల కోట్ల పై చిలుకు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉన్నాయి అన్నారు. ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే అక్కడ యజమాన్యాలు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం ఇంకా విడుదల చేయలేదని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. గత నెల రోజుల క్రితం రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి 1200 ,కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు.ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూ వారి యొక్క జీవితాలతో చెలగాటం ఆడుతుంది అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు లేదంటే రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం లిఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కమిటీ నూతనంగా ఎన్నికలి. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు, ఇర్ఫాన్, కార్యదర్శి, మాల చందు, ఉపాధ్యక్షులు, మణికంఠ, ఎండి ఇర్ఫాన్, రాము, రిజ్వాన్, సహాయ కార్యదర్శి కే.పవన్ కుమార్ , ఏం.పవన్ కుమార్, ఎండి.అల్తాఫ్, బేగారి నవీన్. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు , ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యులు శశి చరణ్, అభిషేక్, ధనుష్, విష్ణు, కైఫ్, అనిరుద్, విశాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని అన్ని కోర్టులో మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తా..

### అడ్వకేట్ రమణారావు



**మిర్యాలగూడ అక్టోబర్ 24 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కోర్టులో మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని బార్ అసోసియేషన్ లో బార్ కౌన్సిల్ ఎలక్షన్ అభ్యరిగా పోటీ చేస్తున్న జిల్లా రమణారావు అన్నారు, శుక్రవారం బార్ అసోసియేషన్ లో నేతి సత్యనారాయ భూపతి రెడ్డి తో మిర్యాలగూడ బార్ న్యాయవాదుల సమస్యల పై మాట్లాడుతు హెల్త్ కార్డ్ లిమిట్ రూ.10 లక్షల పెంచాలని, జూనియర్ న్యాయవాదులకు రూ.10 వేల స్టైపెండ్ కల్పించాలని ,41A Crpc 35 BNSపై కేంద్ర ప్రభుత్వం అమెండ్ చేయాలని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వెంటనే కల్పించాలని , అడ్వకేట్ యాక్ట్ 1961 లో అమెండ్ చేసి ప్రతి జిల్లా నుంచి ఒక బార్ కౌన్సిల్ మెంబర్ ప్రాతినిధ్యం ఉండాలని , రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టు లో మౌళిక వసతులు కొరకు రాష్ట్ర ప్రభుత్వము ను డిమాండ్ చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన న్యాయవాదుల సమస్యల ను వెంటనే నెరవేర్చాలని మొదలైన సమస్యల పై పోరాటాలు నిర్వహించి సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుండి శ్రీనివాస్, గొడ్డాటి సాయి కుమార్ యాదవ్ , గౌరు వెంకటేశ్వర్లు, మువ్వా అరుణ్ కుమార్, చిరుమర్రి రఘురామారావు, దూపాటి మట్టయ్య, ఎల్లన్న, రాయారపు భాస్కర్, చిలిమేల పద్మయ్య, కందిబండ శ్రీనివాస్, పవన్ కుమార్, ఇబ్రహీం, మోహన్, బి.వి రమణ , డి.రాజశేఖర్, పెద్దమం కిరణ్, నాగరాజు, బాలు, తదితరులు పాల్గొన్నారు.


# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (నినాదం):** వనపర్తి నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన పలు శుభకార్యాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో మాజీ కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ కుమారుడు సుధీర్ కుమార్ యాదవ్ వివాహ వేడుకల్లో నిరంజన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు తోట బాలరాజు కుమార్తె వివాహం పానగల్ మండలానికి చెందిన సుధాకర్ జయలక్ష్మిల కుమారుడు రంజిత్ వివాహం,అంకూర్ విష్ణువర్ధన్ రెడ్డి కూతురు వివాహం, వస్యతాండకు చెందిన మెగావత్ అనిత వివాహం, కొత్తకోట పట్టణంలో జరిగిన పలు వివాహాలకు, పెబ్బేరు మండలం బున్యాధిపురం గుంటి రాములు సాగర్ కుమారుడు జయశంకర్ వివాహం అనురాధతో జరిగాయి. ఈ వేడుకల్లో ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.19వ వార్డుకు చెందిన సుగూర్ లక్ష్మన్న నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, మురళీ సాగర్, వనం రాములు, అజ్జకొల్లు కృష్ణయ్య, కొత్తకోట సత్యం, అల్వాల్ వెంకటరెడ్డి, పురుషోత్తం రెడ్డి, మాజీ కౌన్సిలర్ రమేష్ నాయక్, రాజు నాయక్, మతీన్ తదితరులు ఉన్నారు

## అఖిల్ కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (నినాదం):** పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ కార్యకర్త అఖిల్ పాష అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను కోల్పోవడం దురదృష్టకరం అని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల అశోక్ ఉన్నారు.